# జీవన్ రెడ్డి ని బీజేపీ లోకి తీసుకునేలా చర్యలు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు లతో సంప్రదింపులు...**

***నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్***

జగిత్యాల మార్చి 18 (వుదయం ప్రతినిధి) త్వరలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన జీవన్ రెడ్డి తదుపరి ఏ పార్టీలో చేరుతారనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది తాజాగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జీవన్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీలోకి తీసుకునేలా చురుకుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం పార్టీ బలోపేతం దృష్ట్యా జీవన్ రెడ్డి చేరికపై ముందడుగు వేయాలని ఆయన భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు లతో ఎంపీ ధర్మపురి అరవింద్ సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది జీవన్ రెడ్డి తో చర్చలు జరిపి పార్టీ లోకి ఆహ్వానించాలనే విషయాన్ని వారితో పంచుకున్నట్టు సమాచారం రాష్ట్రంలో పార్టీ విస్తరణకు కీలక నాయకులను ఆకర్షించే దిశగా బీజేపీ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని జీవన్ రెడ్డి చేరిక అంశంపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి

# వృద్దాప్యంలో అండగా పీఎం కిసాన్ మాన్ ధన్



జగిత్యాల మార్చి 18 (వుదయం ప్రతినిధి) దేశంలోని వృద్ధ రైతులకు సామాజిక ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 లో పీఎం కిసాన్ మాన్ ధన్ యోజన పథకం ప్రారంభించింది అయితే చాలా మంది రైతులు ఇట్టి భీమా పథకం గురించి తెలియక ఉపయోగించుకోవడం లేదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పీఎం కిసాన్ మాన్ ధన్ పథకం ప్రయోజనాలు సమాచారం కోసం తెలిపారు 18ఏళ్ల నుంచి 40 ఏళ్ల మధ్య వయసు అయిదు ఎకరాల లోపు భూమి కలిగి ఉండాలి సమీపంలోని మీ సేవ సి ఎస్ సి కేంద్రాల్లో ఆధార్ బ్యాంక్ ఖాతా నామినీ వివరాలతో ఆన్ లైన్లో నమోదు చేసుకోవాలి ప్రతి నెల రైతు బ్యాంకు ఖాతా నుంచి ప్రీమియం ఆటోమెటిక్ చెల్లింపు జరుగుతుంది పథకంలో చేరే వయసు ను బట్టి రైతు ప్రతి నెల 55 రూపాయల నుంచి 200 రూపాయల వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది అంతే మొత్తంలో కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది 18 ఏళ్ల వయసు వారు 55 రూపాయల 20 ఏళ్లకు 61 రూపాయల 25 ఏళ్ల కు 80 రూపాయల 30 ఏళ్ల కు 110 రూపాయల 35 ఏళ్ల కు 150 రూపాయల 35-40 ఏళ్ల లోపు వారు 200 రూపాయల చొప్పున ప్రతి నెల ప్రీమియం చెల్లించాలిసి ఉంటుంది 60 ఏళ్ల వరకు ప్రీమియం చెల్లించిన తరువాత 61వ ఏడాదిలోకి ప్రవేశించగానే ప్రతి నెలా 3వేల రూపాయల పెన్షన్ వస్తుంది పింఛన్ పొందుతున్న రైతు మరణిస్తే నామినీకి 50 శాతం అంటే నెలకు 1500 రూపాయల చొప్పున అందుతుంది

**అనర్హులు**

ఆదాయం పన్ను చెల్లింపుదారులు జాతీయ పింఛను పథకం ఈఎస్ఐ ఈపిఎఫ్ఓ లేదా ఇతర ప్రభుత్వ పథకాల్లో సభ్యులు గా ఉన్న వారు అనర్హులని హరి అశోక్ కుమార్ వివరించారు

# ఈద్గా లో జరుగుతున్న ఏర్పాట్ల పరిశీలన

**మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**



**కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి)** రంజాన్ పండుగ సందర్భంగా మెట్ పల్లి ఈద్గా లో జరుగుతున్న ఏర్పాట్లను మార్కజీ ఇంతేజామి కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించిన మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మెట్ పల్లి మార్కజీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు అఖ్తర్ జానీ ఈసందర్భంగా మైలారపు లింబాద్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ కొరకు ప్రభుత్వం తరపున ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరికొన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీమ్ రెబ్బాస్ మహేష్ బత్తుల నరేష్ పందిరి రమేష్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మెన్ అడ్వకేట్ రజాక్ కమిటీ సభ్యులు నదీమ్ ఖాలీద్ కలిమ్ జానీ ఇంతియాజ్ రయిస్ కలీం బిల్డర్ చాంద్ మున్సిపల్ డిఈ నాగేశ్వర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అలంపూర్ ప్రజల ఇబ్బందులు అసెంబ్లీలో వినిపించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 18 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అసెంబ్లీలో అలంపూర్ నియోజకవర్గ ప్రజల బాధలను ఎమ్మెల్యే విజయుడు వినిపించాడు. సరిహద్దులో ఉన్న తమ ప్రాంతంలో నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలు, పడుతున్న అవస్థలు గురుంచి వివరించారు. అలంపూర్ నియోజక వర్గం నుండి అత్యవసర వైద్య సేవల కోసం హైదరాబాద్ రావాలంటే నాలుగు గంటల సమయం పడుతుందని దీని వల్ల ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని అన్నారు. అలంపూర్ చౌరస్తా లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రి లో సిబ్బంది లేరని, వెంటనే సిబ్బంది ని ఏర్పాటు చేయాలనీ, ఒకటి డయల్ సిస్ సెంటర్ ఏర్పాటు, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలనీ కోరారు. కర్నూల్ లో పేదలు, మధ్య తరగతి వాళ్ళు, విలేకరులకు, ఉద్యోగస్తులకు వైద్యం అందేలాగా ఆరోగ్య శ్రీ వర్తింప చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ప్రధానంగా ఐజ పట్టణంలో ఒక అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు ఆవశ్యకత ను వివరించారు. అప్పులు చేసి వ్యాపారాలు పెట్టుకుంటే అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాల వల్ల వ్యాపార సంస్థలు బుగ్గి పాలవుతున్నాయని, వీటిని దృష్టిలో ఉంచుకుని అగ్ని మాపక కేంద్రం మంజూరు చేయాలనీ కోరారు. వీటిపై మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించారు.

# అన్నపూర్ణ అన్నప్రసాద సేవ





**కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి)**

అన్నదానం మహాదానం అన్న నానుడి స్ఫూర్తితో కోరుట్లలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్లోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు అమావాస్య అనే పవిత్ర సందర్భంగా పితృదేవతల ఆశీస్సులు పొందాలనే మహోన్నత సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 12 వందల మంది భక్తులు 2 వందల మంది హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొని అన్న ప్రసాదాన్ని భక్తి శ్రద్ధలతో స్వీకరించారు ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి వాతావరణంతో మార్మోగి అన్నపూర్ణ మాత కృపాకటాక్షాలతో పవిత్రత నిండిపోయింది మొదట అర్చకులు దివాకర్ శర్మ పూర్ణిమ చౌదరి దంపతుల వైదిక మంత్రోచ్చారణల మధ్య గోపూజ అన్నపూర్ణ మాత పూజలను అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ మాత ప్రసాదంగా అన్నప్రసాదం వితరణ చేయబడింది ఎవరూ ఆకలితో ఉండ కూడదనే సనాతన ధర్మ సందేశాన్ని కార్య రూపంలో చూపిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం సమాజంలో సేవా భావాన్ని మరింత బలపరిచింది అన్నదానం ద్వారా కేవలం ఆకలి తీర్చడమే కాకుండా మన సంస్కృతి సంప్రదాయం మానవత్వాన్ని నిలబెట్టే గొప్ప విలువలను ఈ సేవ మరోసారి గుర్తు చేసింది సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానం అన్నింటిలోకెల్లా శ్రేష్ఠమైన దానం అని సమాజంలో సేవా స్ఫూర్తిని విస్తరించేందుకు ఈ అన్నప్రసాద సేవను ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని వివిధ ప్రదేశాలలో నిరంతరంగా నిర్వహించేందుకు సమితి కట్టుబడి ఉందని తెలిపారు ఈ పవిత్ర సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి తమ సమయం శ్రమ సహకారం అందించిన దాతలు స్వచ్ఛంద సేవకులు ఆలయ అర్చకులు సమితి సభ్యులందరికీ సనాతన ధర్మ ప్రచార సమితి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది కోరుట్ల పట్టణంలో సేవా భావానికి సనాతన సంప్రదాయాల పరిరక్షణకు ఈ కార్యక్రమం ఒక గొప్ప నిదర్శనంగా నిలిచింది ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం అన్నప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ మున్సిపల్ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ హనుమాన్ దీక్ష గురు స్వామి రాజేశం నిర్వాహకులు మంచాల రమేష్ పల్లెర్ల మహేందర్ కంఠం సదాశివ్ కట్కం రంజిత్ శ్రీపతి రమేష్ దొంతుల రమేష్ అల్లాడి మహేష్ గాండ్ల ఆంజనేయులు ఆడెపు నరేష్ పిన్నంశెట్టి జనార్దన్ అడువాల ప్రభాకర్ తుమ్మనపల్లి మహేష్ కొక్కెర మల్లయ్య పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వైష్ణవి హత్య కేసును ఛేదించిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన డిఎస్పి రాములు



కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి హత్య కేసులో నిందితుడైన భర్తను కోరుట్ల పోలీసులు అరెస్టు చేశారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్ పల్లి డిఎస్పి రాములు మాట్లాడుతూ మాధాపూర్ గ్రామానికి చెందిన గంధం దుర్గా ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన కుమార్తె చిత్తారి ఏ గంధం వైష్ణవి (20)ను ఆమె భర్త చిత్తారి హరిబాబు హత్య చేసినట్లు ఫిర్యాదు అందినట్టు తెలిపారు డిఎస్పీ రాములు తెలిపిన వివరాల ప్రకారం వైష్ణవి యూట్యూబ్ ద్వారా వీడియోలు రూపొందిస్తూ ఉండేది సుమారు 10 నెలల క్రితం హరిబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి వివాహం కోసం వచ్చాడు కట్నం ఇవ్వలేమని స్పష్టంగా తెలిపినా ఇద్దరి మధ్య పరిచయం పెరిగి ప్రేమ వివాహానికి దారి తీసింది అయితే హరిబాబు తల్లి లక్ష్మి కట్నం లేకుండా వివాహానికి అభ్యంతరం వ్యక్తం చేసింది అయితే కుటుంబ సభ్యుల మీద ఒత్తిడి తెచ్చేందుకు హరిబాబు విషం సేవించి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పేర్కొన్నారు చికిత్స అనంతరం కోలుకున్న అతడు మళ్లీ వివాహం కోసం ఒత్తిడి చేయగా మొదట కుటుంబం నిరాకరించింది ఈ క్రమంలో 29 5 2025 న వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వివాహం వైష్ణవి హరిబాబు లకు జరిగింది అనంతరం వారు ఫిర్యాదు దారుడైన గంధం దుర్గ ప్రసాద్ ఇంటిలోనే వారు నివసించారు కొంతకాలం తర్వాత హరిబాబు 5 లక్షల రూపాయల కట్నం కోరగా ఆ మొత్తాన్ని ఇచ్చి మాధాపూర్ గ్రామంలో రెండు గుంటల భూమి కొనుగోలు చేసి ఫిర్యాదుదారు ఇచ్చినట్లు తెలిపారు అయినప్పటికీ మరో 5 లక్షల రూపాయల కోరుతూ వైష్ణవిని మానసిక శారీరకంగా వేధించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు ఈ వ్యవహారంలో అతని తల్లి లక్ష్మి అన్నలు ఆనంద్ అశోక్ కూడా ప్రేరేపించినట్లు ఆరోపించారు సుమారు మూడు నెలల క్రితం వైష్ణవి గర్భవతిగా ఉన్ననాటి నుండి ఎక్కువగా వేధింపులు కొనసాగినట్లు వెల్లడించారు మార్చి 16 రాత్రి 11 గంటల సమయంలో వైష్ణవి హరిబాబు గదిలో నిద్రకు వెళ్లగా తెల్లవారుజామున 4 గంటల సమయంలో శబ్దాలు వినిపించాయని తలుపు తట్టినా తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు అనంతరం హరిబాబు తన భార్యను నిద్రలో ఉండగానే కత్తితో దాడి చేసి గొంతు నులిమి హత్య చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు మార్చి 17 ఉదయం 6 గంటల సమయంలో హరిబాబు ఒంటరిగా బయటకు వచ్చి ముఖం కడిగి తన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ (టిజి-21-ఏ-8026)పై ఎవరికి తెలియకుండా వెళ్లిపోయాడు తర్వాత గది తలుపు తెరిచి చూడగా వైష్ణవి రక్తపు మడుగులో పడివుండగా నుదిటిపై గాయాలు మెడపై గుర్తులు కనిపించాయి వెంటనే ఆమెను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కోరుట్లకు తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు ప్రకటించారు హత్య అనంతరం హరిబాబు రాయికల్--మైతాపూర్ ప్రాంతాల్లో తిరుగుతూ కొనరావుపేట ఎక్స్ రోడ్ సమీపంలోని ఖాళీ డబుల్ బెడ్ రూమ్ ఇంటి మెట్ల కింద కత్తి రక్తపు మచ్చలున్న దుస్తులను దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు విశ్వసనీయ సమాచారం మేరకు అదే రోజు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు నిందితుడి ఒప్పంద ప్రకటన ఆధారంగా పంచుల సమక్షంలో రికవరీ పంచనామా నిర్వహించి బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ రక్తపు మచ్చలున్న కత్తి నీలం రంగు జీన్స్ ప్యాంట్ నీలం రంగు టీ-షర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా మిగతా నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు మెట్ పల్లి డీఎస్పీ ఏ రాములు కోరుట్ల సిఐ బి సురేష్ బాబు ఎస్సై చిరంజీవి తెలిపారు

# భక్తి సేవ సమర్పణకు ప్రతీకగా అన్నపూర్ణ అమావాస్య

**అన్న ప్రసాద వితరణ సేవ విజయం...**

**కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి)**



సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ తరపున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కోరుట్ల పట్టణ అంబేద్కర్ నగర్ ప్రాంతంలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో బుధవారం భక్తుల ఆశీస్సులతో దాతల సహకారంతో అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో సుమారు 1000 మందికి పైగా భక్తులు 150 మంది హనుమాన్ దీక్షా పరులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ సేవా కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో దేవాలయ అర్చకులు దివాకర్ శర్మ వైదిక నిర్వహణలో గోపూజ అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ జరిగింది ఎవరూ ఆకలితో ఉండకూడదనే సేవా సంకల్పంతో అమావాస్య రోజున పితృదేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారుఅన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తే ఈ కార్యక్రమం యొక్క నిజమైన విజయంగా నిలిచిందని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానం అని ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని తెలిపారు ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు స్వచ్ఛంద సేవకులు ఆలయ అర్చకులు నిర్వాహకులందరికీ సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ తెడ్డు శ్రీజ విజయ్ సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ కార్యదర్శి బట్టు హరికృష్ణ కోశాధికారి రేగుంట రాజారాం అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ కోశాధికారి మంచాల రమేష్కమిటీ సభ్యులు సాడిగే మహేష్ కంఠం సదాశివ్ కట్కం రంజిత్ కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్ శ్రీపతి రమేష్ పల్లెర్ల మహేందర్ స్వచ్ఛంద సేవకులు వనపర్తి ఆంజనేయులు కొత్త గణేష్ ఆడెపు నరేష్ ఆడువాల ప్రభాకర్ పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**జగిత్యాల మార్చి 18 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విందులో హరి అశోక్ కుమార్ మాట్లాడారు సోదర భావానికి మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీక అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు ఎండి యాకూబ్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు సయ్యద్ యూసుఫ్ ఎండి ఇక్బాల్ రహీం సీనియర్ సిటిజన్స్ జిల్లా డివిజన్ వివిధ మండలాల పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు

# బుగ్గారం వాసికి అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్

**ప్రొఫెసర్ పాపిరెడ్డి పర్యవేక్షణ లో రిసెర్చ్**



జగిత్యాల మార్చి 18 (వుదయం ప్రతినిధి) అర్థశాస్త్ర పరిశోధక విద్యార్థి అరికెల జగన్ కు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును ప్రకటించారు అర్థశాస్త్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ తెలంగాణ తొలి ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపి రెడ్డి పర్యవేక్షణలో ఆదివాసి గిరిజనుల సామాజిక ఆర్థికాభివృద్ధి తెలంగాణలో ఒక అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేశారు జగన్ చేసిన పరిశోధనపై కాకతీయ యూనివర్సిటీ పరీక్ష నియంత్రణ అధికారి ప్రో కట్ల రాజేందర్ అవార్డును ప్రకటించారు జగన్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శెకల్ల గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో బుగ్గారం మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ తోపాటు బంధు మిత్రులు స్నేహితులు ఆయనను అభినందించారు

# శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల పరిశీలన

**మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**మండల విద్యాధికారి గంగుల నరేషం**







**కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి)** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ కటికేవాడ డి ఎన్ టి అయోధ్యపట్నం జిల్లా పరిషత్ ఖాగజీపురా పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను మునిసిపల్ కమిషనర్ రవీందర్ మండల విద్యాధికారి గంగుల నరేషం లు పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ప్రమాదకర గదులనుకూల్చి వేసి వాటి స్థానంలో నూతన తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షోగ్రాభి ప్రధానోపాధ్యాయులు ఇఫ్తికర్ అహ్మద్ నాగరాజు శ్రీధర్ లు పాల్గొన్నారు

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన మెట్పల్లి మున్సిపాల్ వైస్ చైర్మన్





మెట్ పల్లి మార్చి 18 (వుదయం విలేఖరి) అనునిత్యం ప్రజలకు యువతకు అందుబాటులో ఉంటు సేవ కార్యక్రమల్లో ముందుండే యువ నాయకుడు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మానవత్వాన్ని చాటుకున్నారు మెట్పల్లి పట్టణ మీనాక్షి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజ్ మహమ్మాద్ అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతు సామాజిక సేవకులు మున్సిపాల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ ని సంప్రదించగా నవీన్ తనది ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ అని తానే రక్తం ఇస్తానని స్వచ్ఛందంగా బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నవీన్ మాట్లాడుతూ ఒక మనిషిని పరోక్షంగా కాపాడే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని 18 సంవత్సరాల వయస్సు నిండి 45 కిలోల బరువు ఉన్న యువకులు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు అత్యవసర సమయంలో 9వ రక్తదానం చేసిన నవీన్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మున్సిపల్ పాలక మండలి సభ్యులు రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ యువజన సంఘాల సభ్యులు నాయకులు అధికారులు స్నేహితులు అభినందించారు

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



**గద్వాల ,మార్చి 18 (వుదయం ప్రతినిధి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం యందు ప్రతి అమావాస్య శనివారం రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. మొక్కుబడి ఉన్న దాతలు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అలాగే దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని భావించి ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. నేడు అన్నదాత: సద్దలోనిపల్లి గ్రామ నివాసి ఎలుక ఆంజనేయులు తండ్రి ఎలుక తిమ్మయ్య స్వామి వారికి ఇచ్చిన మొక్కు చెల్లిం చుకున్నారు. శ్రీ కృష్ణ స్వామి అర్చకులు పాండు స్వామి, అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు



**గద్వాల మార్చి 18 (వుదయం ప్రతినిధి)**
కోరిన కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం అమావాస్య రావడంతో వేలాది మంది భక్తులు క్యూలైన్ ద్వారా శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు. దేవాలయంలో ఉదయం అభిషేకాలు, అర్చనలు అనంతరం ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు భక్తులకు స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశారు. అమావాస్య సందర్భంగా దేవాలయ ఆవరణలోశ్రీనివాస కళ్యాణం హరికథను ప్రముఖ భాగవతార్ ఆంజనేయులు ఆలపించగా తబల బండలయ్య హార్మోని సుధాకర్ సహకారం అందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు రాయచూరు జిల్లా గదారం సత్యమ్మ వీరన్న దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా,
రాత్రి భక్తులకు శాంతినగర్ శివ శివాని స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు




కోదాడ, మార్చి 18(వుదయం)
ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ జబ్బార్, ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు.
బుధవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఒక్కపొద్దు ఉన్న ముస్లిం సోదరుల కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందులు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముస్లింల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మైనార్టీ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాజిద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంఈఓ సలీం షరీఫ్, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, వరప్రసాద్ రెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, పందిరి నాగిరెడ్డి, చింతలపాటి శ్రీనివాస్, బాజాన్, బాగ్దాద్, రహీం, అహ్మద్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

### ముఖ్యమంత్రి కి లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

**జగిత్యాల మార్చి 18 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల పట్టణానికి సంబందించిన 2008 సంవత్సరంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో నిర్మాణం కానటువంటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కి లేఖ రాసిన మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జగిత్యాల పట్టణంలో నిరుపేద వర్గాలు ఇండ్లు లేనటువంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం 2008 సంవత్సరంలో 4 వేల మంది లబ్దిదారులకు నూక పెల్లి వద్ద స్థల సేకరణ జరిపి ఒక్కొక్కరికి 70 గజాల స్థలాన్ని కేటాయిస్తూ అప్పుడు 70 వేల రూపాయల కొన్ని సిమెంటు బస్తాల కోటాయింపు చేయగా ఒక్క కాంట్రాక్టర్ కొన్ని ఇండ్లను కట్టుటకు ముందుకు వచ్చి కొన్ని బ్లాకులు నిర్మాణం మొదలు పెట్టి వివిధ దశలలో ఉండగానే అనారోగ్యంతో ఆ కాంట్రాక్టరు చనిపోవడంతో అవి మద్యలో ఆగిపోయినాయి ఆర్థిక స్థితి బాగున్న వారు కొందరు కొన్ని ఇండ్ల ను నిర్మాణం చేసుకున్నారు ఆ తర్వాత వచ్చిన తెలంగాణ ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తూ కేవలం డబల్ బెడ్రూం ఇండ్లను ముందుకు తెచ్చి ఇవి పక్కన పెట్టడంతో అక్కడ చెట్లు మెలిసి శిథిలావస్థకు చేరుకున్నాయి 4 వేల ఇండ్ల స్థలాలకు సంబందించిన కొంత మంది లబ్ధిదారుల స్థలాలలో డబల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టి 4520 ఇండ్లు (బహుళ అంతస్థుల) కట్టడం జరిగింది ఇంకా అక్కడ 1611 ఇండ్లకు సంబందించి ఒక్కో నిర్మాణం ఒక్కో దశలో నిలిచి పోయి ఉన్నాయి వీరు బలహీన వర్గాల వారు కావడం ఆర్థిక స్థోమత లేకపోవడంతో ప్రభుత్వం నిర్మించి ఇస్తే బాగుంటుందని ఎదురుచూస్తున్నారు లబ్దిదారులు ఈ 1611 ఇండ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో చేపట్టుటకు కలెక్టర్ బి సత్యప్రసాద్ అంచనా వేయించగా దాదాపు 54 కోట్లు ఖర్చు అవుతుందని గృహ నిర్మాణ అధికారులు తెల్పడంతో ఇప్పుడు కూడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది ఇందిరమ్మ ఇండ్లు అనేవి ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం కావున జగిత్యాల పట్టణ పరిధిలో గల 1611 మంది కుటుంబాలకు గూడు కల్పించిన వారవుతారు కావున వీటి నిర్మాణాలు పూర్తి స్థాయిలో అయ్యే నిదులు కేవలం 54 కోట్ల రూపాయలు కావున వెను వెంటనే నిదులు మంజూరి చేయించి ఇక్కడ లబ్దిదారుల దశాబ్దాల కళను నెరవేర్చాలని కోరుకుంటూ ఇక్కడ స్థలం కేటాయించడం వల్ల చాల మంది లబ్దిదారులు డబుల్ బెడ్రూం ఇంటి కొరకు దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు ఉందని ఆన్లైన్ లో చూపించడంతో వారికి డబుల్ బెడ్రూం మంజూరు కాకపోవడంతో వీరంతా తహసిల్దార్ కార్యాలయం కలెక్టర్ కార్యాలయంలో చుట్టూ తిరుగుతూ ప్రజావాణిలో దరఖాస్తులు ఇచ్చిన ఫలితం శూన్యం ఎందుకంటే ఇల్లు ఉన్నదని ఆన్లైన్ లో చూపడంతో డబల్ బెడ్రూం రాలేదు కావున వీళ్ళ పరిస్థితి అర్థం చేసుకొని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ వద్ద నుండి వివరాలు
సేకరించి ప్రతి ఒక్క లబ్ధిదారుడి దశాబ్దాల కలను నేరవేర్చాలని లబ్దిదారులందరి పక్షాన మనవి చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు

# రాష్ట్ర ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు


**-మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



సూర్యాపేట వుదయం జిల్లా ప్రతినిధి (మార్చి 18):ఉగాది తెలుగు సంవత్సరారంభాన్ని సూచించే ముఖ్యమైన పండుగ అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి బుదవారం నాడు పేర్కొన్నారు. ఇది కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన సమయమని తెలిపారు. ఈ సందర్భంగా రైతాంగానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం సమృద్ధిగా పంటలు పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, అన్ని వర్గాల సంక్షేమం ,అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

# అర్హులందరూ ఓటరు జాబితాలో నమోదు కావాలి: కలెక్టర్

**నల్గొండ, ,మార్చి 18 (వుదయం ప్రతినిధి)**అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు.
బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయనున్నదని తెలిపారు. ఇందులో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్‌ల వారీగా ఏజెంట్లను నియమించాలని సూచించారు. 25 సంవత్సరాల తర్వాత ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఓటరుగా నమోదవ్వడానికి భారత పౌరుడై ఉండి, 18 సంవత్సరాలు పూర్తిచేసి, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఈఆర్వోలు, మండల స్థాయిలో ఏఈఆర్వోలు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పనిచేస్తారని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ కాని వారు తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ నిర్వహిస్తారని, ఎన్నికల సంఘం సూచించిన 12 డాక్యుమెంట్లలో ఏదో ఒకటి ఆధారంగా వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి ముంతాజ్ అలీ, బీజేపీ నుంచి లింగస్వామి, టిడిపి నుంచి రఫీ, ఆప్ నుంచి అద్దంకి రవి, సీపీఐఎం నుంచి నర్సిరెడ్డి, బీఎస్పీ నుంచి యాదగిరి, బీఆర్ఎస్ నుంచి పిచ్చయ్య, ఎన్సీపీ నుంచి రఫీ, ఎంఐఎం నుంచి బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డు నిర్మాణం...

**10వ వార్డ్ కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్**



కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పదవ వార్డులో స్థానిక అవార్డు కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్ లో 25 వేల రూపాయల సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టారు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల భాగంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలను గుర్తిస్తూ రోడ్డు వేయడం జరిగిందని కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్ ను తెలిపారు పదో వార్డులో ఏ సమస్యలున్న ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే చేస్తున్నారని అందరికీ అందుబాటులో ఉండి మరింత సేవ చేస్తామని విలేకర్ల సమావేశంలో ప్రజలకు హామీ ఇస్తున్నామన్నారు ఎన్నికల ముందే కాకుండా ఎన్నికల తర్వాత కూడా వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని దాసరి సునీత రాజశేఖర్లు తెలిపారు

# ఆరోగ్యకర జీవనానికి పోషకాహారం

- చిరు ధాన్యాల స్టాల్స్ ఏర్పాటు...
- స్టాల్స్ ను సందర్శించిన ప్రిన్సిపాల్ డాక్టర్ పి వేణుగోపాల్ రావు

**కోరుట్ల మార్చి 18 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో స్థానిక రష్మీధర్ తేజ బిఎడ్ డిఎడ్ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో మిల్లెట్స్ (చిరుధాన్యాలు) సలాడ్స్ (కూరగాయలు) పై వర్క్ షాప్ నిర్వహించారు ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వేణుగోపాల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల మిల్లెట్స్ కూరగాయల సలాడ్స్ తో స్టాల్స్ ఏర్పాటు చేసి తమ ప్రతిభను ప్రదర్శించారు అనంతరం ప్రిన్సిపాల్ స్టాల్స్ ను సందర్శించి విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం పర్యావరణ అటవీ వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కార్యక్రమాలకు అనుసంధానంగా జరుగుతున్నట్లు తెలిపారు ఆరోగ్యమే మహాభాగ్యమనే అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యం అనేది కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక సామాజిక స్థితులను కూడా సూచిస్తుందని తెలిపారు మంచి మనస్సు మంచి శరీరంలోనే ఉంటుందని పేర్కొన్నారు రాగులు జొన్నలు సజ్జలు కొర్రలు సాములు వంటి చిరు ధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు ఆరోగ్యకర జీవనానికి పోషకాహారం తీసుకోవడం వల్ల జీవనశైలి లో మార్పు వస్తుందన్నారు అలాగే రాగి సంకటి జొన్న రొట్టె సజ్జ ఉప్మా కొర్ర పులిహోర వంటి వంటకాలను ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు అదే విధంగా కీరదోస టమాటా క్యారెట్ ఉల్లి బీట్ రూట్ వంటి కూరగాయలు ఆపిల్ అరటి వంటి పండ్లతో తయారు చేసిన సలాడ్స్ శరీరానికి అవసరమైన విటమిన్లు ఖనిజాలను అందిస్తాయని తెలిపారు వేసవి కాలంలో వెజ్ సలాడ్ ఫ్రూట్ సలాడ్ మిల్లెట్స్ సలాడ్స్ ను అధికంగా తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ అజీజ్ డాక్టర్ బోధనపు నటరాజ్ తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ హాజియా మరియం లక్ష్మీనారాయణ పద్మ లక్ష్మి విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు

# మహిళలు అద్భుతంగా రాణిస్తూ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, వుదయం జిల్లా ప్రతినిధి (మార్చి 18):గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలు, రంగాలలో మహిళలు రాణిస్తూ ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొంత ఆలస్యం జరిగినప్పటికీ పండుగ వాతావరణంలో నేడు మహిళా దినోత్సవ వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలలో మహిళలు బాగా రాణిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేక అంశాలలో ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచుతున్నారని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, షీ టీమ్స్, భరోసా, ఇందిరా మహిళా శక్తి వంటి అనేక కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య, వైద్యం అన్ని రంగాలలో ఖమ్మం జిల్లా ముందుండేలా ఉద్యోగినులు, సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు.
జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా పరిపాలనలో మహిళా ఉద్యోగినులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళా శిశు సంక్షేమ శాఖలో అనేక నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. మంచి పనితీరుతో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బందికి నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు భద్రత కల్పించే విధంగా సఖి కేంద్రం పనిచేస్తుందని అన్నారు. అనంతరం డి.ఆర్.ఓ. పద్మశ్రీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో మహిళా ఉద్యోగినులు, జిల్లా అధికారులు, సిడిపిఓ., డి.హెచ్.ఈ. డబ్ల్యూ సమీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# రోటవేటర్లు,పవర్ స్ప్రేయర్లు పంపిణీ.



మదిలో మార్చి18, వుదయం ప్రతినిధి,మధిర మండలంలోని మధిర రైతు వేదికలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రోటవేటర్లు మరియు పవర్ స్ప్రేయర్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా మధిర ఏ డి ఏ విజయచంద్ర మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం దాదాపు పది సంవత్సరాల తర్వాత ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది అన్నారు దీనిలో భాగంగా చిన్న సన్న కారు రైతులకు 50% సబ్సిడీ మీద పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తున్నం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎప్పుడు రైతుల్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తుందన్నారు. దానిలో భాగంగానే వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని మరల పునరుద్ధించారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన దని కుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మధిర మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అభివృద్ధికి పల్లపోతు ప్రసాదరావు లక్ష రూపాయలు విరాళం.



మధిర మార్చి 18, వుదయం ప్రతినిధి,మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ అభివృద్ధికి దేవాలయం అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు అభివృద్ధి కోసం ముందుకు వచ్చారు. దేవాలయ అభివృద్ధి పనుల కోసం రూ 1,00,116 (ఒక లక్ష నూట పదహారు రూపాయలు) విరాళంగా ప్రకటించి తన భక్తి, సేవాభావాన్ని చాటుకున్నారు. అదేవిధంగా, దేవాలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి 5,000 అందజేశారు. అలాగే దేవాలయం ఆఫీస్ రూమ్ కోసం అవసరమైన కుర్చీ,టేబుల్ కొనుగోలుకు రూ 11,000 విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు పల్లపోతు ప్రసాదరావు సేవా భావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అభివృద్ధికి ఆర్యవైశ్యులు భక్తులు ముందుకు రావాలని కోరారు.

# కామారెడ్డి డిగ్రీ కళాశాలలో పర్యావరణహిత రంగుల తయారీ

**కామారెడ్డి, వుదయం:**



కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈకో క్లబ్ వృక్షశాస్త్రం, ఫారెస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో పర్యావరణహిత రంగుల తయారీ విద్యార్థుల ద్వారా చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణహిత రంగులను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా ఆరోగ్యాలను కూడా సంరక్షించుకోవచ్చని తెలిపారు. హానికరమైన రసాయనాలను వాడకుండా నిత్యం ఉపయోగించే ఆకుకూరలు కూరగాయలు పుష్పాలు వంటి మొక్క భాగాలను ఎండబెట్టి వాటి నుండి రసాలను లేదా పొడులను తయారు చేయటం అద్భుతమైన ఆలోచన అని ఇందులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె . కిష్టయ్య మాట్లాడుతూ, చిరు ధాన్యాల పొడులను, బియ్యం, గోధుమ పిండిని ఉపయోగించి దానిలో మొక్క భాగాల పొడులను కలపటం ద్వారా భిన్నమైన రంగులను పొందవచ్చని వీటిని హోలీ పండుగ రంగులలో, పండగల సందర్భంలో రంగోలి/ ముగ్గులు వేయటంలో ఉపయోగించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దినకర్, అధ్యాపకులు శ్రీవల్లి, స్వాతి, శ్రీలత, వెన్నెల, రమణ, లింగం, దీవెనమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ప్రస్తుత సమాజంలో మహిళలదే కీలకపాత్ర:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, వుదయం**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మహిళల పాత్రను కొనియాడుతూ, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అబలలు కాదని, సబలులుగా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. విద్య ద్వారా మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ప్రతి మహిళ తన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని పేర్కొన్న కలెక్టర్, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభివృద్ధికి పురుషుల సహకారం కూడా అవసరమని, సమాన అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మహిళలు ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, విజయవంతమైన మహిళలు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున మహిళా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని, పని ప్రదేశాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థులు, ఉద్యోగులు తమ విజయగాథలను ఈ సందర్భంగా పంచుకున్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కలెక్టర్ ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, డిఆర్డిఓ విజయలక్షి , ఖజానా శాఖ అధికారి సరోజ, ఉపాధి కల్పన అధికారి విజయలక్షి , ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**నిజాంసాగర్, వుదయం:**



నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు విద్యార్థినులతో ముచ్చటిస్తూ వారి విద్యాభివృద్ధి, వసతులు, భవిష్యత్ అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలో ఉన్న కొన్ని సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# మున్సిపాలిటీ ఆస్తి పన్ను వసూళ్లలో వెనుకబాటు

## –లక్ష్యసాధనకు చివరి దశలో సవాల్

**సంగారెడ్డి వుదయం**




సంగారెడ్డి మున్సిపాలిటీకి 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను వసూళ్లు సవాలుగా మారాయి. మున్సిపాలిటీ పరిధిలోని 23,447 గృహాల నుంచి మొత్తం రూ.17.17 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. అయితే ఇప్పటివరకు కేవలం రూ.7.24 కోట్లు మాత్రమే వసూలు కావడంతో, మొత్తం లక్ష్యంలో 42.17 శాతం మాత్రమే సాధ్యమైంది. ఇంకా ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం 13 రోజులు మాత్రమే మిగిలి ఉండగా, మిగిలిన రూ. 9.93 కోట్ల పన్ను వసూలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది అధికారులకు పెద్ద సవాలుగా మారింది. పన్ను వసూళ్లు తక్కువగా ఉండటానికి పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పౌరుల్లో చెల్లింపులపై నిర్లక్ష్యం, ఆర్థిక ఇబ్బందులు, కొంతమంది పాత బకాయిలను క్లియర్ చేయకపోవడం వంటి అంశాలు ప్రభావం చూపుతున్నాయి. మున్సిపాలిటీ ఆదాయంలో ఆస్తి పన్ను కీలకమైన వనరు కావడంతో, వసూళ్లు తగ్గితే అభివృద్ధి పనులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా రోడ్లు, కాల్వలు, పారిశుద్ధ్య సేవలు, వీధి దీపాల నిర్వహణ వంటి పనులు నిలిచిపోయే ప్రమాదం ఉంది. అలాగే మున్సిపల్ కార్మికుల జీతాల చెల్లింపుల్లో కూడా ఇబ్బందులు తలెత్తవచ్చు.ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, బకాయిదారులకు నోటీసులు జారీ చేయడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, డోర్–టు–డోర్ వసూళ్లను వేగవంతం చేయడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూడా సమయానికి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉంది.

# ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేసిన డీసీసీ చైర్మెన్



**నిజాంసాగర్, వుదయం:**

కామారెడ్డి జిల్లా డీసీసీ చైర్మెన్ ఏలే మల్లిఖార్జున్ బుధవారం నాడు ముస్లీం సోదరులకు నిజాంసాగర్ మండలకేంద్రంలో గల మస్జీదులో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు హాజరు కావాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావును డీసీసీ చైర్మెన్ ఆహ్వానించగా ఆయన హాజరై ముస్లీం సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు. అంతకుముందు ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి సోదరభావం, ఐక్యతను ప్రతిబింబించేలా విందును ఏర్పాటు ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ ద్వారా మంచినీరు సరఫరా

**సంగారెడ్డి, వుదయం**




వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్యవర్యంలో వేసవి కాలం పురస్కరించుకొని సుమారు 12 సంవత్సరాల నుండి ప్రతి ఎండకాలంలో సంగారెడ్డి లోని 38 వార్డులకు పట్టణ మున్సిపల్ వారి సహకారంతో వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్యర్యంలో పూర్తిగా ఉచితంగా మంజీరా నీటిని బస్తి వారీగా నీరును అందిస్తాము. అదే విధంగా బుధవారం నాడు మున్సిపల్ చేర్పర్సన్ కూస వనిత సంతోష్ మరియు వైస్ చైర్మెన్ షఫ్ హఫీజ్ ఆధ్వర్యంలో జెండా ఊపి వాటర్ ట్యాంకును ప్రారంభించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి గారి పర్యవేక్షణలో ఇట్టి ట్యాంకర్ వీరి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మెన్ తోపాజి అనంత క్రిష్ణ గారు పాల్గొనగా మరియు 21 వార్డు కౌన్సిలర్ వీణా హరీష్, మ్యాడం రాధా కిషన్, కొంపల్లి విద్యాసాగర్, జూలకంటి బచ్చిలింగం, జూలకంటి మల్లేశం, గాదే శివుడు, నామా భాస్కర్, నామా శ్రీను, గుండా సత్యనారాయణ పాల్గొనగా కౌన్సిలర్లు శ్రీశైలం, కిరణ్ కుమార్, రాజు గౌడ్, ప్రసాద్ వీరితో పాటు సుధాకర్, గంగేహరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్లో ప్లాట్ కొనాలంటే ప్రజలకు భయం..

## కొనుగోలుదారులపై ఒత్తిళ్లు?

**కొండాపూర్ వుదయం**

సంగారెడ్డి పట్టణానికి ఆనుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న మల్కాపూర్ గ్రామంలో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. కొత్త లేఅవుట్లు, ప్లాట్లు మార్కెట్‌లోకి రావడంతో పెట్టుబడిదారులు, మధ్యతరగతి ప్రజలు ఇక్కడ స్థలాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే, ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు కొనుగోలుదారుల్లో భయాందోళనలకు దారితీస్తున్నాయి.స్థానికుల ఆరోపణల ప్రకారం, అన్ని అనుమతులు ఉన్న ప్లాట్లు కొనుగోలు చేసినప్పటికీ, కొందరు ప్రభావశీలులు వివిధ కారణాలు చూపుతూ నోటీసులు జారీ చేయించడం, లేదా ఇతర రకాలుగా ఒత్తిళ్లు తీసుకురావడం జరుగుతోందని చెబుతున్నారు. "డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నా కూడా ఇబ్బందులు తప్పడం లేదు. డబ్బులు ఇవ్వకపోతే ఏదో ఒక సమస్యను సృష్టిస్తున్నారు" అని బాధితులు వాపోతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో కొనుగోలుదారులు పెట్టిన పెట్టుబడిపై అనిశ్చితి పెరుగుతోంది. ముఖ్యంగా జీవిత పొదుపులు పెట్టి స్థలం కొనుగోలు చేసిన కుటుంబాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొందరు అయితే, నోటీసుల భయంతో లేదా ఇబ్బందులు ఎదుర్కొనే భయంతో తమ ఆస్తులను తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితికి చేరుతున్నారని సమాచారం.న్యాయ నిపుణులు చెబుతున్నదేమిటంటే, సరైన అనుమతులు (డీటీసీపీ / హెచ్ఎండిఏ వంటి) ఉన్న లేఅవుట్లలో కూడా ఇలాంటి సమస్యలు ఎదురైతే, వెంటనే అధికారులను సంప్రదించి చట్టపరమైన రక్షణ పొందాలని సూచిస్తున్నారు. అలాగే, కొనుగోలు ముందు భూసంబంధిత రికార్డులు, అనుమతులు పూర్తిగా ధృవీకరించుకోవడం చాలా అవసరమని హెచ్చరిస్తున్నారు.ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి, కొనుగోలుదారులకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. మల్కాపూర్‌లో జరుగుతున్న ఈ పరిణామాలు రియల్ ఎస్టేట్ రంగంపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఆటోని ఢీకొన్న కారు పలువురికి గాయాలు



**మరికల్, వుదయం**

మరికల్ మండలం కేంద్రంలోని బుధవారం మరికల్ శివాజీలో రైలు బ్రిడ్జి దగ్గర ఆటోని వెనుక భాగంలో కారు ఢీకొనడంతో పలువురు ప్యాసింజర్లకు గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మరికల్ గ్రామం నుండి వాజిద్ అనే ఆటో డ్రైవర్ ఆటోలో ప్యాసింజర్ తీసుకొని జిన్నారం గ్రామానికి వెళుతుండగా వెనుక భాగం నుండి కారు ఢీకొనటంతో ప్యాసింజర్ కు గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు ఆటో నుజ్జు నుజ్జు అయినది మరికల్ గ్రామస్తులు తెలిపారు.

# రుణమాఫీ చేశాకే నర్మేటలో సీఎం అడుగు పెట్టాలి

**వుదయం - సిద్దిపేట**

*నర్మేటలో సగం మందికే ఋణమాఫీ*

*మిగిలిన రైతులకు ఋణమాఫీ చేసి నర్మేట లో అడుగు పెట్టాలి*

*ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వనిదే*

*కెసిఆర్, హరీష్ రావు గారి కృషి ఫలితమే అయిల్ ఫామ్ ఫ్యాక్టరీ*

*ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వద్ద మీడియాతో మాట్లాడిన నంగునూర్ మండల బిఆర్ఎస్ నేతలు*



సిద్దిపేట లో అయిల్ ఫామ్ తెచ్చిన ఘనత కెసిఆర్ హరీష్ రావులదేనని, సీఎం రేవంత్ రెడ్డి రైతులందరికీ రుణమాఫీ చేశాకే నర్మేటలో అడుగు పెట్టాలని నంగునూర్ మండల బిఆర్ఎస్ నేతలు అన్నారు. మొత్తం రుణమాఫీ మొత్తం చేస్తానని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి నర్మేటలో సగం మందికి రాలేదని పూర్తి స్థాయి లో రుణమాఫీ చేసిన తరువాత నే రావాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న విధానాన్ని చూసి, సిద్దిపేట ప్రాంతంలో కూడా ఈ పంటను ప్రవేశపెట్టాలని మాజీ మంత్రి హరీష్ రావు, అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆలోచించారని, ఆ సందర్భంలో 2017లోనే ఇక్కడ పరిశోధనలు జరగ్గా, వాతావరణం అనుకూలించదని తేలిందని చెప్పారు.. కానీ 2020లో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటి లభ్యత పెరగడంతో, హరీష్ రావు స్వయంగా రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితిపై ఈ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి 2022, ఏప్రిల్ 13న హరీష్ రావు, నిరంజన్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 12వేల ఎకరాల్లో సాగు జరిగితే, ప్రస్తుత ప్రభుత్వంలో రెండేళ్లు గడిచినా కేవలం 2వేల ఎకరాలు మాత్రమే జరిగిందన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం గత ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందని, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు ఇది తమ ఘనతగా చెప్పుకోవడం సరికాదని విమర్శించారు. ఇది కెసిఆర్ హరీష్ రావు ల ఘనతే అని చెప్పారు. నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో 750 మంది రైతులకు గాను కేవలం 400 మందికే రుణమాఫీ అయిందని, మిగిలిన వారికి ఇంకా కాలేదని, మొత్తం ఋణమాఫీ చేసానని గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి సగం మందికే ఋణమాఫీ చేసారని మిగతా సగం మంది సంగతి ఏందో చెప్పాలని, పూర్తి స్థాయి లో ఋణమాఫీ చేసి నర్మేట లో సిఎం అడుగు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. గతంలో రైతుబంధు సాయం సక్రమంగా అందేదని, ఇప్పుడు ఐదు విడతలకు గాను కేవలం రెండు విడతలే ఇచ్చారని, పంట కోతకు వస్తున్నా మిగిలిన సాయం అందలేదని తెలిపారు. ముఖ్యమంత్రి గారు ఈ ఫ్యాక్టరీని ప్రారంభించే సమయంలో రైతులకు రుణమాఫీ మరియు పెండింగ్ సాయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి, దువ్వాల మల్లయ్య, జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల, సారయ్య, కోల రమేష్ గౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సంతోష్ రెడ్డి, కిష్టా రెడ్డి, నాగేంద్రం,వేణు చక్రవర్తి, బెదురు తిరుపతి, నారాయణ, రవీందర్ రెడ్డి, అజీజ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, నార్లపూరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను బిఆర్ఎస్ అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు-

**వుదయం - సిద్ధిపేట**

*అభివృద్ధి పేరుతో ఎంత అవినీతి చేశారు ముందు ప్రజలకు చెప్పండి*

*ఒకవైపు స్వాగతిస్తునే అడ్డుకోడానికి కుట్రలు*

*మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కబర్దార్*

*సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తుఇమామ్*



సీఎం పర్యటన కార్యక్రమాన్ని అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, 10 సంవత్సరాలలో సిద్దిపేటలో అభివృద్ధి పేరుతో హరీష్ రావు ఎంత అవినీతి చేశారో ముందు ప్రజలకు చెప్పాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తుఇమామ్ డిమాండ్ చేశారు.బుధవారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడారు. నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ ప్రజల ధనంతో కట్టారు అని 10 సంవత్సరాలలో దోచుకున్న సొమ్ముతో కట్టినట్లు బిఆర్ఎస్ నాయకులు తెగ ఫీల్ అవుతున్నారని అన్నారు. అధికారం ఉంది అని అడిగే వారు ఎవరు లేరు అని ధీమాతో 10 సంవత్సరాలలో లక్షల కోట్లు రూపాయలు దోచుకున్నారన్నారు. ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీనీ ప్రజలకు ఉపయోగంలోకి తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యాకరీ ప్రాంభించేందుకు వస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఆయన కార్యక్రమాన్ని అడ్డుకుంటాం అని బిఆర్ఎస్ అంటున్నరు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకొదు అని హెచ్చరించారు. ఒకవైపు స్వాగతిస్తున్నాం అని చెప్పి మరోవైపు అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని మీకు తగిన బుద్ధి చెబుతాము అని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణములో మీకు రావలసిన వాటాల కమీషన్ రావడం వల్లే ఫ్యాక్టరీ ప్రమేయం ఆలస్యమయింది అని ఆరోపించారు. తప్పు మీ దగ్గర పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శిస్తే సహించేది లేదు అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడే ముందు నోరు అదుపులో ఉంచుకొని మాట్లాడాలి అని మీరు మాట్లాడుతున్న మాటల్ని ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలలో ధనిక రాష్ట్రం ను అప్పుల రాష్ట్రంగా మార్చింది మీరు మీ ప్రభుత్వమే అని కదా అని రుజువు చేయగలరా అని అడిగారు. రాష్ట్ర ఖజానాకు దోచుకొని నయాపైసా లేకుండా చేశారు అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెల్లిస్తు రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నరు అని అన్నారు. పైగా సిద్దిపేట అభివృద్ధిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డుకుంటున్నారు అని మాట్లాడేందుకు బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలి అని అన్నారు. ప్రభుత్వం నుండి నిధులు రాకుండా మీరే అడ్డుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ అప్రతిష్ట పాలు చేస్తున్నారు అని అన్నారు. మరోసారి ఆధారాలు లేకుండా మాట్లాడుతూ అబద్ధాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కబర్దార్ అంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ చిన్న కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అని ప్రజలు నమ్ముతున్నారు అని అన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసిన అండగా అఖిల రాజ్ పౌండేషన్



**వుదయం, దుబ్బాక**

దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చికోడ్ గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం 'రంజాన్ తోఫా' పంపిణీ కార్యక్రమాన్ని అఖిల రాజ్ పౌండేషన్ వ్యవస్థాపకులు కూకట్పల్లి ఎస్ఐ తౌడా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిరుపేద ముస్లిం సోదర, సోదరీమణులకు అండగా 70 ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 20 మంది వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎస్ఐ తౌడా సత్యనారాయణ మాట్లాడుతూ, రంజాన్ పండుగ ఆత్మీయత, సహకారం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సహాయం చేయడమే తమ బాధ్యత అని తెలిపారు.ఈటూవంటి కార్యక్రమాలతో సామాజిక సామరస్యం మరింత బలపడుతుందని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమిరే నరేష్ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, పోతారం గ్రామ సర్పంచ్ రేణుక మల్లేశం, అఖిల రాజ్ పౌండేషన్ సభ్యులు ఇనుప రవి, బిట్ల భాస్కర్, కంకణాల చంద్రం, వనం పోశయ్య, బండ నర్సింలు, ఇనుప రాజనర్సు, చంద్రం, పోశయ్య గ్రామస్తులు, ముస్లిం సమాజ నాయకులు మొత్తం 100 మంది ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి- వంగ రాజేశ్వర్ రెడ్డి

**వుదయం - సిద్దిపేట**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షం భారీ ఈదురు గాలులకు మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు.ఈ విషయం తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభావితమైన గట్లమల్యాల, సంతోష్ నగర్ గ్రామాలను సందర్శించి క్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించారు.రైతుల పంట దాదాపుగా 1000 ఎకరాల పైగా నష్టపోయారని వాపోయారు. తమకు జరిగిన నష్టం సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడాలనికోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన పంట నష్టాన్ని చూసి ఎంతో బాధ కలిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆర్థిక పరిస్థితి పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడినదని, ఈ నష్టం వారికి తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ అధికారులు తక్షణమే నష్టాన్ని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి త్వరితగతిన పరిహారం అందేలా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని రైతులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. రైతులకు తగిన పరిహారం చెల్లించే వరకు తాను రైతులకు మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ సర్పంచ్ బానోత్ సరోజన, సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, మార్చి 18: వుదయం** జిల్లాలో ఓటర్ల జాబితా ఖచ్చితత్వాన్ని పెంచేందుకు చేపడుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ మరియు ఇంటింటి సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే బిఎల్ఓలకు తాకిదులు తప్పవని ఆమె స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పటాన్చెరువు, సంగారెడ్డి, జహీరాబాద్ ప్రాంతాలకు చెందిన ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బిఎల్ఓలు, సూపర్వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి బిఎల్ఓ తన పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన ఓటర్లను గుర్తిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా విశ్వసనీయత ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమని, ఈ క్రమంలో బిఎల్ఓలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె తెలిపారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో చిన్నపాటి నిర్లక్ష్యానికైనా చోటు లేకుండా చూడాలని హెచ్చరించారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బిఎల్ఓ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీగా ఉన్న కేంద్రాలకు వెంటనే నియామకాలు చేపట్టాలని ఈఆర్ఓలకు ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం 13 కేటగిరీలలో బిఎల్ఓలను నియమించుకునే అవకాశం ఉందని తెలిపారు. నియమించబడిన బిఎల్ఓల వివరాలను ఈసీఐ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇంకా, ఈఆర్ఓలు ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అన్ని వర్గాల సహకారంతో ఈ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆమె కోరారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రాజేందర్, ఎన్నికల విభాగం సెక్షన్ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## అలరించిన 'శ్రీ పరాభవ నామ' ఉగాది కవి సమ్మేళనం

- తెలుగు లోగిళ్లలో కొత్త కాంతులు నింపే పండుగ ఉగాది: ఐతా చంద్రయ్య
- ఘనంగా 'అక్షర భారతి' బాలగేయ సంపుటి ఆవిష్కరణ

**సిద్దిపేట, మార్చి 18 (వుదయం ప్రతినిధి)** జాతీయ సాహిత్య పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది కవి సమ్మేళనం సాహిత్య ప్రియులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ రచయిత, కథాశిల్పి ఐతా చంద్రయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐతా చంద్రయ్య మాట్లాడుతూ.. తెలుగు వారి సంస్కృతిలో ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందని, ఈ పండుగ తెలుగు లోగిళ్లలో కొత్త కాంతులను నింపుతుందని పేర్కొన్నారు. నూతన సంవత్సర శోభలు ఉగాదితోనే ప్రారంభమవుతాయని, కవులు తమ కలాల ద్వారా సమాజానికి దిశానిర్దేశం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కవి చీకోటి రాములు రచించిన 'అక్షర భారతి' బాలగేయ సంపుటి పుస్తకాన్ని అతిథులు ఘనంగా ఆవిష్కరించారు. బాలల్లో సాహిత్య అభిరుచిని పెంపొందించేలా ఈ గేయాలు ఉన్నాయని వక్తలు కొనియాడారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కవులు తమ కవితా గానంతో సమ్మేళనాన్ని రక్తికట్టించారు.

### "సాహితీ సౌరభాల మధ్య నూతన వసంతం!"

కవులు, రచయితలు తమ కవితల ద్వారా ప్రకృతి పరవళ్లు, సామాజిక అంశాలు మరియు ఉగాది విశిష్టతను చాటిచెప్పారు. "అక్షరమే ఆయుధంగా, భావమే ప్రాణంగా సాగిన ఈ కవి సమ్మేళనం సిద్దిపేట సాహితీ పరిమళాలను నలుదిశలా చాటింది" అని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ఎన్నవెళ్ళి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి ఉండ్రాళ్ళ రాజేశం, కొమురవెళ్ళి అంజయ్య, డాక్టర్ సుధాకర్, బస్వ రాజ్ కుమార్, కోణం పర్శరాములు, గంగాపురం శ్రీనివాస్, కాల్వ రాజయ్య, పెందోట వెంకటేశ్వర్లు, మల్లంల కనకయ్య, శ్రీచరణ్ సాయిదాస్, పిన్నింటి మహేందర్ రెడ్డి, అనిశెట్టి సతీష్ కుమార్, దుడుగు నాగలత, యాడవరం చంద్రకాంత్, తాళ్ళ యేసురాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్‌లో 'శ్రీ పరాభవ నామ' ఉగాది ఉత్సవాలు

- ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్
- శ్రీపాద శర్మగారితో పంచాంగ శ్రవణం

**సిద్దిపేట, మార్చి 18 (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం (మార్చి 19న) 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు పరిషత్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కోటి లింగాల దేవాలయం వెనుక ఉన్న బ్రాహ్మణ పరిషత్ భవనంలో ఈ వేడుకలు జరగనున్నాయి. రేపు మధ్యాహ్నం 3:30 గంటలకు ఉగాది కవి సమ్మేళనంతో కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు ప్రముఖ జ్యోతిష్య పండితులు శ్రీపాద శర్మ గారు 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఫలితాలను వివరిస్తూ పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ ఏడాది రాశి ఫలాలు, ఆదాయ వ్యయాలు మరియు దేశకాల పరిస్థితులపై ఆయన విశ్లేషణ అందించనున్నారు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరుకానున్నారు. ఆత్మీయ అతిథులుగా శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ శర్మ, సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ తదితరులు పాల్గొంటారు. "అందరూ ఆహ్వానితులే!" సిద్దిపేట పుర ప్రముఖులు, పండితులు మరియు అన్ని వర్గాల ప్రజలు ఈ ఉగాది ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని బ్రాహ్మణ పరిషత్ ప్రతినిధులు కోరారు. "నూతన సంవత్సర శుభ ఫలితాలను తెలుసుకునేందుకు మరియు కవుల అక్షర గానాన్ని ఆస్వాదించేందుకు ఈ వేదిక సిద్ధమైంది" అని వారు పేర్కొన్నారు.



## రోడ్డు ప్రమాదాలపై నిర్లక్ష్యం వద్దు

- గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు
- జగదేవపూర్ లో ప్రమాద స్థలాన్ని పరిశీలన

**సిద్దిపేట (జగదేవపూర్), మార్చి 18 (వుదయం ప్రతినిధి** రోడ్డుపై వెళ్లేటప్పుడు చేసే చిన్నపాటి నిర్లక్ష్యం ప్రాణాల మీదకు తెస్తుందని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ రూరల్ సర్కిల్ సీఐ రవిరాజు సూచించారు. నిన్న జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్ బస్సు మరియు బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన జరిగిన స్థలాన్ని బుధవారం సీఐ రవిరాజు, జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం సీఐ మాట్లాడుతూ.. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు అతివేగం, అజాగ్రత్త వల్లనే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే ఇలాంటి ప్రాణనష్టాలను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా సీఐ రవిరాజు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. లైసెన్స్ లేని మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలను రిస్క్‌లో పెట్టవద్దని తల్లిదండ్రులకు సూచించారు. నిర్ణీత వేగ పరిమితిని దాటకుండా వాహనాలను నడపాలని కోరారు. "మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంట్లో ఎదురుచూస్తుంటారని గుర్తుంచుకోండి. మీ ప్రాణం మీ కుటుంబానికి ఎంతో ముఖ్యం. క్షణకాలపు తొందర జీవితాంతం తీరని వ్యధను మిగిల్చుతుంది" అని సీఐ రవిరాజు ప్రజలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగారి సహస్రకు గోల్డ్ మెడల్, ఘన సన్మానం

**సంగారెడ్డి వుదయం** నిర్మల్ జిల్లా బైంసాలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన కేలో ఇండియా అస్మిత ఉష్ ఉమెన్స్ స్టేట్ లీగ్ 2025-26 క్రీడా పోటీలలో నందిగారి సంతోష్ కుమార్ కుమార్తె కుమారి నందిగారి సహస్ర అద్భుత ప్రతిభ కనబరుస్తూ గోల్డ్ మెడల్ సాధించింది. ఈ విజయం ద్వారా జిల్లా క్రీడా రంగానికి గౌరవం తీసుకువచ్చిన సహస్రను జిల్లా వీరశైవ సమాజం అధ్యక్షుల తరపున ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి ప్రోత్సాహమే ఈ విజయానికి ప్రధాన కారణమని ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు, ప్రముఖ న్యాయవాది సి.హెచ్. బసవరాజ్, సలహాదారు వెన్న చక్రేశ్వర్, అడివప్ప, అశోక్, పట్లోళ్ల శివకుమార్, నాగేశ్వర్, నియోజకవర్గ అధ్యక్షుడు రేవన సిద్ధప్ప, సంతోష్‌కుమార్, సతీష్‌కుమార్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## మైనార్టీలను అణగదొక్కిన కేసీఆర్.. రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్సే!



- బీఆర్ఎస్ హయాంలో మైనార్టీలకు ఒరిగిందేమీ లేదు: షబ్బీర్ అలీ ఎద్దేవా
- గజ్వేల్ లో ఘనంగా ఇఫ్తార్ విందు

**గజ్వేల్, మార్చి 18 (వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలను అణగదొక్కిందని, వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ ధ్వజమెత్తారు. బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత దివంగత వైఎస్సార్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. గత పదేళ్లలో మైనార్టీలకు అన్యాయం జరిగింది. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో మైనార్టీలకు పరోక్షంగా 9 శాతం వరకు లబ్ది చేకూరుతోంది" అని తెలిపారు. షాదీ ముబారక్, మైనార్టీ గురుకులాలు, విదేశీ విద్య, సబ్సిడీ పథకాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ యువతకు, పేదలకు పెద్దపీట వేస్తోందని ఆయన వివరించారు. కేసీఆర్ కామారెడ్డిలో కాకుండా రాజాసింగ్‌పై పోటీ చేసి ఉంటే బాగుండేదని ఆయన ఎద్దేవా చేశారు. మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, సాజిద్ బేగ్ నేతృత్వంలో కబ్రస్తాన్ ఏర్పాటుకు స్థలం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ షబ్బీర్ అలీకి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రవీందర్ గుప్త, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు ఇచ్చిన హామీలను విస్మరించిన సీఎం



- బీసీ 'ఏ' లోకి చేర్చకుంటే సిద్దిపేట పర్యటనను అడ్డుకుంటాం
- జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

**సిద్దిపేట, మార్చి 18 (వుదయం ప్రతినిధి)** ముదిరాజులను బి.సి 'డి' నుండి బి.సి 'ఏ' జాబితాలోకి మారుస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించారని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మండిపడ్డారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ముదిరాజుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక ఆ జాతిని చిన్నచూపు చూస్తున్నారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. "ముదిరాజ్ కార్పొరేషన్‌కు నయా పైసా నిధులు కేటాయించలేదు. ఉచిత చేప పిల్లల పంపిణీ కేవలం ప్రచారానికే పరిమితమైంది. మత్స్యకారులకు అందాల్సిన సబ్సిడీ లోన్లు, వాహనాలు, పరికరాలు అందక ఆర్థికంగా చితికిపోతున్నారు" అని విమర్శించారు. ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్న ముదిరాజ్ బిడ్డలు మంత్రి శ్రీహరి, చైర్మన్ జ్ఞానేశ్వర్ జాతి హక్కుల గురించి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. సమావేశం ముగింపులో శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. "ముదిరాజుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సిద్దిపేట గడ్డపై అడుగుపెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేలాది మంది ముదిరాజ్ బిడ్డలతో కలిసి అడ్డుకొని తీరుతాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడికాయల వెంకటేశం, పడిగే ప్రశాంత్, పుల్లూరు సుధాకర్, పాతర్ల వెంకటేశ్వర్లు, సుతారి రాజు, శిలాపురం రాజు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నేలకొరిగిన మక్కజొన్న పంట

**వికారాబాద్ జిల్లా మార్చి 19,పరిగి నియోజకవర్గం (వుదయం ప్రతినిధి)** పూడూరు మండలం చింతలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వడగండ్ల వర్షానికి మొక్కజొన్న ఇతర పంటలు నేలకొరిగాయి. రైతులు ఆరుకాలం పండించిన పంట అకాల వర్షాల కారణంగా నేలకొరవడంతో రైతులు వాపోతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.



## గ్రామ ప్రగతికి 'మానవ అభివృద్ధే' కొలమానం



- అదనపు కలెక్టర్
- కొత్త సర్పంచ్‌ల శిక్షణలో మార్గదర్శనం.. మందపల్లి 'నాక్' కేంద్రం సందర్శన




**సిద్దిపేట, మార్చి 18 (వుదయం ప్రతినిధి)** గ్రామ పంచాయతీల అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాల నిర్మాణం మాత్రమే కాదని, విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం వంటి అంశాలతో కూడిన 'మానవ అభివృద్ధి' కి ప్రాధాన్యతనిచ్చినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమని సిద్దిపేట అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) స్పష్టం చేశారు. బుధవారం మందపల్లిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల కోసం నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి తో కలిసి ఆయన సందర్శించారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, గ్రామ పురోగతి కోసం వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. ముఖ్యంగా మహిళా సర్పంచ్‌లు తమకు లభించిన రిజర్వేషన్ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పాలనలో చురుగ్గా పాల్గొంటూ కార్యాలయ పనులను స్వయంగా నిర్వహించాలని ప్రోత్సహించారు. గ్రామసభల ద్వారానే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి. గ్రామాల్లో మద్యం, మాదకద్రవ్యాల నిర్మూలనకు సర్పంచ్‌లు నడుం బిగించాలి. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతూ, పచ్చదనం పెంపొందించాలి.

### "గ్రామానికి మీరు పంచేంద్రియాలు!"

శిక్షణ ముగింపులో అదనపు కలెక్టర్ సర్పంచ్‌లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆలోచింపజేశాయి. "సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి అనే ఇద్దరు వ్యక్తులు గ్రామానికి రెండు కళ్ళు, రెండు చెవులు మరియు ఒకే నాలుకలా కలిసి పనిచేయాలి. మీరు కేవలం ప్రజా ప్రతినిధులు మాత్రమే కాదు, ఒక స్థానిక ప్రభుత్వాన్ని నడిపిస్తున్న బాధ్యతాయుతమైన నాయకులు" అని ఆయన భావోద్వేగంగా వివరించారు. ప్రజలతో మర్యాదగా ఉంటూ, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు.

## సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే





**సంగారెడ్డి, మార్చి 18: వుదయం** బాల్య దశలోనే విద్యతో పాటు పోషకాహారం, విలువల పెంపకం, సామాజిక నైపుణ్యాల అభివృద్ధి అత్యంత కీలకమని నిపుణులు పేర్కొన్నారు. ఈ దిశగా చిన్నారుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ కేజీ విద్యను పూర్తి చేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి, వారి ప్రతిభను అభినందించారు. చిన్నారుల భవిష్యత్తు విద్యా ప్రయాణానికి ఇది ఒక కీలక మైలురాయిగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కూన వేణుగోపాల కృష్ణ తో పాటు, విద్యాసంస్థల డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ ఈ. అరుణ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కీ శెట్టి, డి.ఎ.ఎ.ఈ డైరెక్టర్ వరలక్ష్మి , లీడ్ అకాడమీ అడ్వైజర్ చందన పాల్గొన్నారు. వారు సరస్వతీ దేవి చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ ప్రారంభంలో చిన్నారి యు. నిహశ్రీ స్వాగత నృత్యంతో అతిథులను ఆహ్వానించడం ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, తమ అనుభవాలను చిన్న ప్రసంగాల రూపంలో పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రీ ప్రైమరీ దశలో పిల్లలు సాధించిన నైపుణ్యాలు వారి భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రైమరీ విద్యలోకి అడుగుపెట్టబోతున్న చిన్నారులు మరింత కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయాల వెనుక ఉన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విద్యాసంస్థల అధినేత డా. ఈ. సొలోమోన్ రెడ్డి పర్యవేక్షణలో, వారి ఆశీస్సులతో విజయవంతంగా కొనసాగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## మహిళలు పెద్ద ఎత్తున హాజరు కావాలి

**సంగారెడ్డి:వుదయం** వీరశైవ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు తేదీ ఖరారు చేయబడింది. ఈ నెల 29వ తేదీ ఆదివారం రోజున సరస్వతి శిశు మందిర్ ఎదురుగల ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. మహిళల సాధికారతను ప్రోత్సహించడం, సమాజంలో వారి పాత్రను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సమాజానికి చెందిన ప్రముఖ నాయకులు, మహిళలు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై నిర్ణయాలు తీసుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు, సత్కారాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో సమాజంలోని అన్ని వర్గాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




## గ్యాస్ ధరలను తగ్గించాలి అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ నిరసన

**నారాయణపేట మార్చి 18(వుదయం ప్రతినిధి)** గ్యాస్ ధరలను తగ్గించి ఇరాన్ పై జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపివేయాలని సిపిఐ ఆధ్వర్యంలో నారాయణపేట అంబేద్కర్ చౌరస్తా దగ్గర బుధవారం జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.అమెరికా, ఇజ్రాయెల్ ఇరు దేశాలు ఇరాన్,అరబ్ దేశాల్లోని గ్యాస్, ఆయిల్, ముడి చమురును ఖాళీ చేయాలనే దురుద్దేశంతో ఇరాన్ దేశంపై అక్రమంగా యుద్ధం చేస్తున్న అమెరికా ఇజ్రాయిల్ జాత్యహంకార చర్యలను,సామ్రాజ్యవాద అహంకారం తో చేస్తున్న యుద్ధం వెంటనే ఆపాలని , ప్రపంచ శాంతిని పరిరక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి నరసింహ కోరారు. ఇదే అదునుగా బావించి గ్యాస్ పై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని , బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని , గ్యాస్ కొరత, ధరల పెరుగుదలకు బిజెపి ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన అన్నారు. కార్యక్రమంలో, జిల్లా కౌన్సిల్ సభ్యులు టి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చెన్నయ్య,సిపిఐ మద్దూరు మండల కార్యదర్శి ఎస్ వెంకటేష్, ఆర్ వెంకటయ్య ,అంజప్ప ,సరోజనమ్మ ,నారాయణమ్మ ,గడ్డపోల రాజు తదితరులు పాల్గొన్నారు.

